www.sakshieducation.com

**MARCH 2009**

**S.S.C. PUBLIC EXAMINATION**

# Telugu Paper - II

**FIRST LANGUAGE**

Time : 2 Hours] **Part - A** [Max. Marks : 30

Instructions : 1. Answer the questions under PART - A on a separate answer book.
2. Write the answers to the questions under PART - B on the question paper itself in the space provided and attach it to the answer book of **PART – A.**

## మొదటి భాగం

**అ. ఈ క్రింది వాటిలో ఒక ప్రశ్నకు 10 వాక్యాలకు మించకుండా సమాధానం వ్రాయండి.** (5)

1. పార్వతీశం ఇంగ్లండులో ఏయే ఇబ్బందులు కలుగవచ్చునని ఊహించాడు ?
2. పార్వతీశం వ్యక్తిత్వమెట్టిది ?

**ఆ. ఈ క్రింది వాటిలో ఒక పాత్ర స్వభావాన్ని 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** (3)

3. చెన్నపట్నం రైల్వేస్టేషన్‌లో పార్వతీశాన్ని ఆహ్వానించిన బండివాళ్లు.
4. నిడదవోలు స్టేషన్‌లో టిక్కెట్లు ఇచ్చే గుమాస్తా.

**ఇ. ఈ క్రింది వాటిలో ఒక సన్నివేశం ద్వారా మీరు తెలుసుకొన్నదేమిటో 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** (3)

5. కొలంబో నుండి పార్వతీశం తన తండ్రికి వ్రాసిన ఉత్తరం ద్వారా మీరు తెలుసుకొన్నదేమిటో తెల్పండి.
6. ఆడవాళ్ళ టోపీ కొని పార్వతీశం పడిన బాధలను బట్టి మీరేమి గ్రహించారు ?

## రెండవ భాగం

**అ. ఈ క్రింది సన్నివేశాలలో మీరు ప్రత్యక్ష భాగస్వామి అయితే ఏమి చేసేవారో ఊహించి ఒకదానిని 6 వాక్యాలకు మించకుండా వ్రాయండి.** (3)

7. ఇంగ్లండు ప్రయాణానికి ముందు ఏర్పాట్లు చేసుకొన్న పార్వతీశం స్థానంలో మీరుంటే ఏమి చేసేవారు ?
8. ట్యూటికోరన్‌లో సామాను తనిఖీ చేసే అధికారి స్థానంలో మీరుంటే ఏం చేసేవారు ?

**ఆ. ఈ క్రింది సంఘటనలలో ఒకదానిని 6 వాక్యాలకు మించకుండా పూరించండి.** (3)

9. నా పేరు స్టీమరు మీదనున్న వాళ్ళెవ్వరూ నోట పట్టలేకపోయారు. ............................................
కిటికీలో నుంచి అవతల పారేశాను.
10. ఎక్కడెక్కడ దెబ్బలు తగిలినవో తరువాత చూసుకోవచ్చునని పార్వతీశం రైలెక్కాడు.
............................................ పార్వతీశం మొర్రో అన్నాడు.

**ఇ. ఈ క్రింది వాటిలో ఒక అంశంపై 15 వాక్యాలకు మించకుండా వ్యాసం వ్రాయండి.** (5)

11. పర్యావరణ పరిరక్షణ
12. కంప్యూటర్ విద్య – ఆవశ్యకత
13. గ్రంథాలయాలు

**ఈ. ఈ క్రింది వాటిలో ఒక అంశంపై లేఖ వ్రాయండి.** (5)

14. వేసవి సెలవులను ఎలా గడపాలనుకొంటున్నావో తెలుపుతూ మిత్రునికి లేఖ.
15. దొంగిలించబడిన సైకిలు గురించి పోలీసు అధికారికి లేఖ.
16. నీవు నీ స్నేహితులతో కలిసి చేసిన విహారయాత్రను గూర్చి మీ తండ్రికి లేఖ.

**ఉ. ఈ క్రింది జాతీయాలలో మూడింటిని సొంతవాక్యాలలో ప్రయోగించండి.** (3)

17. భగీరథ ప్రయత్నం
18. కత్తిమీద సాము
19. తండోపతండాలు
20. పుంఖాను పుంఖాలు
21. ఆటపట్టించు

www.sakshieducation.com

www.sakshieducation.com

Time : 30 Minutes] **Part - B** [Max. Marks : 20

సూచన : విద్యార్థులు సమాధానాలు ఈ ప్రశ్నపత్రములోనే నిర్దేశించిన విధంగా సంబంధిత ప్రశ్నల క్రింద ఇవ్వబడిన ఖాళీస్థలంలో వ్రాయండి.

## మొదటి భాగం

**అ. ఈ క్రింది గద్యం చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. (4)**

ఎయిడ్స్ అనేది నేడు అతిభయంకరమైన వ్యాధిగా పరిణమించింది. ఇది హెచ్.ఐ.వి. వల్ల సంభవిస్తుంది. హెచ్.ఐ.వి. అంటే హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ అని. ఇది మనిషిలోని రోగ నిరోధక శక్తిని క్షీణింపజేసే సూక్ష్మక్రిమి. ఎయిడ్స్ వ్యాధి మొదట 1981లో అమెరికాలో కనిపెట్టబడింది. ఇప్పుడు మనదేశంలో లక్షల మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారు. ఈ వ్యాధి సోకినవారితో కరచాలనం చేసిన, ఆడిన, పని చేసిన ఈ వ్యాధి సోకదు. కాబట్టి ఎయిడ్స్ ఉన్నవారిని కూడా జనసామాన్యంలో కలుపుకొని వారిలో ఆత్మస్థైర్యం పెంచాలి.

ప్రశ్నలు :

1. నేడు అతిభయంకరమైన వ్యాధిగా పరిణమించినది ఏది ?
2. హెచ్.ఐ.వి. అనగానేమి ?
3. ఎయిడ్స్ వ్యాధి మొదట ఏ దేశంలో కనిపెట్టబడింది ?
4. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులలో ఎలా ఆత్మస్థైర్యం పెంచాలి ?

**ఆ. ఈ క్రింది పద్యమును చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. (4)**

అక్షరంబు పలయు కుక్షి జీవనులకు
నక్షరంబు జిహ్వ కిక్షురసము
అక్షరంబు తన్ను రక్షించు గావున
నక్షరంబు లోక రక్షితంబు

ప్రశ్నలు :

5. మానవులకు కావలసినది ఏది ?
6. అక్షరము జిహ్వకు ఎటువంటిది ?
7. అక్షరము దేనిని రక్షించును ?
8. ఈ పద్యానికి శీర్షికను సూచించండి.

## రెండవ భాగం

**అ. ఈ క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చండి. (2)**

9. పురుషుడు న్యాయము తప్పక విద్యా ధనంబులు గడింపవలెను.
10. అక్కడ నున్న నౌకరులందరును నవ్వినారు.

**ఆ. ఈ క్రింది వాక్యాలలో క్రియను మార్చి వ్యతిరేకార్థక వాక్యాలు వ్రాయండి. (2)**

11. రైతుబజార్లలో కూరగాయలు చౌకధరలకు లభించుచున్నవి.
12. ప్రపంచమంతా జ్ఞాన ప్రకాశాన్ని పొందాలి.

**ఇ. ఈ క్రింది పరోక్ష కథనాన్ని ప్రత్యక్ష కథనంలోకి మార్చండి. (2)**

13. తన పుస్తకాలూ, కాగితాలూ ఏవని, ఎవరు తీశారని అంబేద్కర్ కేకలు వేసేవాడు.

**ఈ. ఈ క్రింది వాక్యంలో గీత గీసిన మాటను ప్రధానం చేస్తూ వాక్యాన్ని తిరిగి వ్రాయండి. (1)**

14. నేను <u>పదవ తరగతి వరకు</u> హైదరాబాదులో చదువుకొన్నాను.

**ఉ. ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి. (1)**

15. తెలుగులో కవిత్రయముచే మహాభారతం రచింపబడింది.

**ఊ. ఈ క్రింది సామాన్య వాక్యాన్ని సంశ్లిష్ట వాక్యంగా మార్చండి. (1)**

16. తాత బొండుమల్లెలు కోశాడు. తాత వాటిని అమ్మి డబ్బు తెచ్చాడు.

**ఋ. ఈ క్రింది సామాన్య వాక్యాన్ని సంయుక్త వాక్యంగా మార్చండి.**

17. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడ్డాయి. (1)
ఈ సంవత్సరం పంటలు పండలేదు.

**ౠ. ఈ క్రింది వానిలో <u>రెండు</u> జాతీయాలను వివరించండి. (2)**

18. ఉడుంపట్టు
19. విచ్చలవిడి
20. చేజారిపోవు

www.sakshieducation.com